తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కరువు అంశం పెద్ద చర్చగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని బీఆర్ఎస్ నేత కవిత తీవ్రంగా విమర్శించారు. బంజారాహిల్స్ కార్యలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు నెలలోనే ఇరవై ఎనిమిది శాతం లోటు వర్షపాతం నమోదైందని స్పష్టం చేశారు. అప్పుడే ప్రభుత్వం అప్రమత్తమై ఉంటే రైతులు ఈ దుస్థితిని ఎదుర్కొనేవారు కాదని తెలిపారు. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలను ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాయని గుర్తుచేశారు. కానీ ఇక్కడ మాత్రం పాలకులకు దూరదృష్టి లోపించిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు విషయంలో తామేమీ చేయలేమని సీఎం చేతులెత్తేయడం దారుణమని మండిపడ్డారు. పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోయిన తర్వాత రైతులు త్యాగాలు చేయాలని మాట్లాడడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వాన్ని రోజూ తిట్టడం మానేసి ప్రజలకు మంచి పనులు చేయడం ప్రారంభించాలని హితవు పలికారు. తిట్లు బంద్ చేసి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. రైతు కూలీల సంక్షేమం గురించి కూడా కవిత కీలక డిమాండ్లు చేశారు. ప్రతి రైతు కూలీకి ఏడాదికి పన్నెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని కోరారు. అలాగే వారి కుటుంబాలన్నింటికీ ప్రభుత్వపరంగా ప్రత్యేక బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేసుకోవడానికి ప్రస్తుత కాలం చాలా అనుకూలంగా ఉంటుందని వెల్లడించారు. వచ్చే వర్షాకాలం ప్రారంభం అయ్యేలోగా అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గోదావరి జలాలను మళ్లీ వినియోగంలోకి తెచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఇప్పటికైనా కాలయాపన చేయడం మానుకోవాలని హితవు పలికారు. చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్న సమయంలో ప్రభుత్వ స్పందన శూన్యంగా ఉందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కేవలం మాటలతో కాలం వెళ్లదీయడం కాకుండా చేతల్లో చూపించాలని డిమాండ్ చేశారు. యువత ఈ




పరిస్థితులను గమనించాలని సూచించారు. రైతుల పక్షాన నిలబడి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రాష్ట్రంలో ఈ స్థాయిలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని బీఆర్ఎస్ నేత కవిత ఆరోపించారు. శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరికలు జారీ చేసినా కూడా పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లనే ఇవాళ అన్నదాతలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలోనూ నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పంపిణీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని రైతులు వాపోతున్నారని ఆమె గుర్తుచేశారు. గతంలో తమ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని చెప్పారు. నేడు అధికారంలో ఉన్న వారు మాత్రం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎత్తిచూప ఇప్పటికైనా కళ్ళు తెరిచి వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల కన్నీళ్లను తుడవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. బోర్లన్నీ ఎండిపోయి ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం అల్లాడిపోతున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మొద్దునిద్ర వీడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. లారీలతో తాగునీరు అందించే ఏర్పాట్లు చేయడంలో కూడా యంత్రాంగం విఫలమైందని మండిపడ్డారు. ప్రతి నియోజకవర్గంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వరి పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోతున్నారని వాపోయారు. ఎకరానికి వేల రూపాయలు ఖర్చు పెట్టిన రైతన్నలు ఇప్పుడు అప్పులపాలై వలస వెళ్లే దుస్థితి వచ్చిందని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చొరవ చూపడం లేదని విమర్శించారు. కేవలం కేంద్రంపై నెపం నెట్టడం ద్వారా పాలకులు తమ బాధ్యతల నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విపత్కర పరిస్థితుల్లో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రైతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కరువు నివారణ చర్యల కోసం ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల సలహాలను స్వీకరించి సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కేవలం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావని తేల్చి చెప్పారు. వచ్చే సీజన్లోనైనా సాగునీరు సక్రమంగా అందేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేస్తే భవిష్యత్తులో మరింత తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కరెంట్ కోతలతో వ్యవసాయం పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. రాత్రింబవళ్లు కష్టపడే అన్నదాతకు కనీసం కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఈ ధోరణి మార్చుకోకపోతే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించాలని కోరారు. రైతుల జీవితాలతో ఆటలాడటం మానుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు

**చౌటుప్పల్,విశాల భారతి:** చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీలు ఇప్ప వెంకటేష్, ఎర్రగుని లింగస్వామి, ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు, బండమీది మల్లేష్, సయ్యద్ వాయుద్దీన్, చెరుకు లింగస్వామి, వర్కాల వెంకట్ కుమార్, సెక్రెటరీలు గుండెబోయిన మనిత ఐలయ్య యాదవ్, ఓసు శ్రీజా రాజు, మహ్మద్ ఫిరోజ్, మట్టుపల్లి యాదగిరి, మాదాని గోపాల్, బత్తుల రాజు, జక్కర్తి సుధా, పేరుపల్లి సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం, మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తామని తెలిపారు.

# తెలంగాణలో కరువు మంటలు

**మొదటిపేజీ తరువాయి**

వస్తుందని వారు చెబుతున్నారు. నీటి వినియోగం అధికంగా ఉండే యాసంగి పంటలు వేయవద్దని సలహా ఇస్తున్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరుతున్నారు. హైదరాబాద్‌కు ఒకప్పుడు తీవ్రమైన నీటి ఎద్దడి ఉండేది. కాని ఆయా ప్రభుత్వాలు కృష్ణా, గోదావరి నుంచి నీటిని రప్పించే స్కీముల వల్ల చాలావరకు మెరుగు అయింది. అయినా ఈసారి హైదరాబాద్‌లో కూడా తాగునీటి గండం ఉందని చెబుతున్నారు. వ్యవసాయానికి సంబంధించి, గోదావరి నది మట్టం బాగా దిగువన ఉండడంతో ప్రాజెక్టుల నిర్మాణం కష్టసాధ్యం అయింది. తెలంగాణలో బోరుబావులపై ఆధారపడి జరిగే వ్యవసాయం కూడా చాలా ఎక్కువే. సుమారు 90వేల బోర్లు పనిచేస్తున్నాయి. కాని బోర్లు పనిచేయాలంటే విద్యుత్ సరఫరా సజావుగా ఉండాలి. లేకపోతే పంటలకు నీరు అందక దెబ్బతింటాయి. ఇప్పటికే ఆ పరిస్థితులు పలు చోట్ల ఏర్పడినట్లు వార్తలు వస్తున్నాయి. ఎక్కడైనా కాల్వల ద్వారా నీరు వస్తుంటే, ఆయా గ్రామాల రైతుల మధ్య గొడవలు జరుగుతున్నాయట. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలు చేసి ప్రత్యామ్నాయ చర్యలపై ఆదేశాలు ఇస్తున్నారు. ఆ క్రమంలో పంటలు ఎండిపోకుండా రేయింబవళ్లు విద్యుత్ అందించాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే 20 రోజులు కీలకం అని ఆయన అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని రేవంత్ కరోనా సమస్యతో పోల్చారు. ముఖ్యమంత్రి సమీక్షలు ఎలా ఉన్నా, ఆదేశాలు ఎంత గట్టిగా ఉన్నా ఆయా ప్రాంతాలలో కరెంటు కష్టాలు ఎంత తీవ్రంగా ఉన్నయో తెలిపే కథనాలు మీడియాలో వస్తున్నాయి. రైతులు జనరేటర్లు పెట్టుకుని బోర్లను నడిపించుకోవల్సి వస్తోంది. దీని వల్ల అదనపు వ్యయాన్ని భరించవలసి వస్తోంది. కొన్ని చోట్ల టాంకర్ల నీటితో పొలాలను తడుపుకుంటున్నారు. కొందరు రైతులు తమ పాట్లను వివరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతున్నారు. దీనివల్ల బియ్యం ధరలు బాగా పెరిగి సామాన్యులు కూడా కష్టాలపాలవుతారు. గత ఏడాది ఇదే సీజన్ లో 15,906 మెగావాట్ల డిమాండ్ ఉంటే, ఈ ఏడాది ప్రస్తుతం అది ఏకంగా 19వేల మెగావాట్లకు పెరగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి కీలకమైన ప్రాజెక్టులలో నీటి మట్టం పడిపోవడంతో జల విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుంది. మరోవైపు యాదాద్రి వంటి థర్మల్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని చెబుతున్నారు. రైతులకు విద్యుత్ సరఫరా చేయడానికి ఎదురవుతున్న ఆటంకాలను ప్రభుత్వం గుర్తించాలి. దానికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయలేకపోతే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. విద్యుత్ కొనుగోలు చేయడానికి కూడా దొరకడం లేదని స్వయంగా రేవంత్ రెడ్డే చెప్పారు. అలాంటప్పుడు అధికారులు చేయగలిగింది ఏమి ఉంటుందన్నది ప్రశ్న. ఇప్పటికే పలుచోట్ల విద్యుత్ కోతలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వవలసి ఉంటుంది. పూర్తిగా విద్యుత్‌ను అందుకు కేటాయిస్తే ఆర్థికంగా పెద్ద సమస్యలే వస్తాయి. అందువల్ల బాలెన్స్ చేసుకోవలసి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరంలో విద్యుత్ సరఫరాలో కోతలు ఎక్కువగా ఉంటేప్రభుత్వంపై విమర్శలు తీవ్రంగా వస్తాయి. దీనిని కూడా ప్రభుత్వం సహజంగానే పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ సందర్భంగా కొన్ని విషయాలు ప్రస్తావించాలి. ఉమ్మడి ఏపీని విభజించి తెలంగాణను ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించినప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి విభజనను వ్యతిరేకిస్తూ పలు ప్రజెంటేషన్లు ఇచ్చారు. విడిపోతే తెలంగాణకు సాగునీరు, విద్యుత్ సమస్య వస్తుందన్నది కీలకమైనది. అప్పట్లో తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ తదితరులు ఆయన వాదనను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన వ్యూహాత్మకంగా విద్యుత్ , సాగునీరులపై బాగా దృష్టి పెట్టారు. అందులో కొన్ని విమర్శలు వచ్చినా, తెలంగాణ ఏర్పడిన కొద్దికాలానికే 24 గంటలు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసే స్థితికి తీసుకువచ్చారు. దానికి ముఖ్యకారణం ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే జాతీయ స్థాయిలో గ్రిడ్ ఏర్పడడం కూడా ఉపయోగపడింది. యాదాద్రి పవర్ ప్లాంట్ వంటివాటిని నిర్మించారు. అదే టైమ్‌లో గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును భారీ స్థాయిలో చేపట్టారు.



# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు

- 67 ప్రాంతాల్లో తనిఖీలు.. 42 చోట్ల చెక్కులు
- ప్రామిసరీ నోట్లు, నగదు స్వాధీనం
- అధిక వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు తప్పవు
- సీపీ సాయి చైతన్య




**నిజామాబాద్ జిల్లా విశాల భారతి:**

.ప్రజలను అధిక వడ్డీల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు కొరడా ఝుళిపించారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు శనివారం ఉదయం నుంచి నిజామాబాద్,మాక్లూర్.ఆర్మూర్, బోధన్ పోలీస్ డివిజన్ల పరిధిలో విస్తృతంగా మెరుపు దాడులు నిర్వహించారు. మొత్తం 67 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టగా, 42 చోట్ల చెక్కులు, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు.

**67 ప్రాంతాల్లో సోదాలు**

అక్రమ వడ్డీ వ్యాపారాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు.. సంబంధిత వ్యాపారుల ఇళ్లతో పాటు అనుమానిత ప్రాంతాలు, కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలోని మూడు పోలీస్ డివిజన్లలో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించారు. తనిఖీల్లో లభించిన చెక్కులు, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, నగదును స్వాధీనం చేసుకుని, వాటికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

**అధిక వడ్డీలతో వేధిస్తే చర్యలు**

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. ప్రజల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేయడం, అప్పులు తీసుకున్న వారిని వేధించడం వంటి చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. అప్పుల పేరుతో ప్రజలను బెదిరించడం, బలవంతంగా చెక్కులు, ఇతర పత్రాలు తీసుకోవడం, చట్టవిరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**దాడులు నిరంతరం కొనసాగుతాయి**

అక్రమ వడ్డీ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు, దాడులను నిరంతరం కొనసాగిస్తామని సీపీ వెల్లడించారు. బాధితులు అక్రమ వడ్డీ వ్యాపారుల బెదిరింపులకు భయపడకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ వడ్డీ వ్యాపారాలపై కఠినంగా వ్యవహరిస్తామని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అమ్మవారి సేవలో ఎరుకల సంధ్య రాందాస్ గౌడ్

- దాతల సహకారంతో ఘనంగా అన్నదానం
- చిన్నకొండూరులో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు
- అమ్మవారి విగ్రహ దాతగా సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య ప్రత్యేక గుర్తింపు



**చౌటుప్పల్, విశాల భారతి:** చిన్నకొండూరు భక్తి, సేవాభావం, దాతృత్వానికి ప్రతీకగా చిన్నకొండూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా దాతల సహకారంతో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎరుకల సంధ్య రాందాస్ గౌడ్ ప్రతిరోజూ అమ్మవారికి చీరలు, పూజా సామగ్రిని సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో సేవలు అందిస్తున్నారు. అమ్మవారిపై అపారమైన భక్తితో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలకు సహకరిస్తూ ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నారు. భక్తితో పాటు సేవాభావానికి ప్రాధాన్యమిస్తూ ఆమె అందిస్తున్న సహకారం ప్రశంసనీయం. వరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాతల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు ఆత్మీయతను పంచింది. అన్నదానం మహాదానమనే స్ఫూర్తితో దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పేదలకు, భక్తులకు అన్నం అందించడం సమాజంలో దాతృత్వ స్ఫూర్తిని పెంపొందిస్తుందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. చిన్నకొండూరు గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి విగ్రహ దాతగా నిలిచారు. దేవాలయానికి ఆయన అందించిన ఈ సహకారం గ్రామ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అమ్మవారి విగ్రహాన్ని సమకూర్చడంలో ఆయన అందించిన సహకారం భక్తులలో భక్తిభావాన్ని మరింత పెంపొందించేలా నిలిచింది. గ్రామంలో ఆధ్యాత్మిక సంప్రదాయాలు కొనసాగేందుకు దాతలు, భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయం.

## గూడూరులో మహాలక్ష్మి అవతారంలో దుర్గమాత

- 21 వేల రూపాయలతో అమ్మవారికి తోరణాలు



**గూడూరు, విశాలభారతి:** గూడూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన కొలువుదిరిన దుర్గమ్మ శనివారం నాడు మహాలక్ష్మీ దేవిగా కనకదుర్గమ్మ దర్శనమిచ్చారు.లక్ష్మీదేవి డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిందని భక్తులు శ్రీధర్ స్వామి తెలిపారు. దుర్గామాతను పూజించడం వల్ల దరిద్రం తో పాటు దుఃఖాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయన్నది భక్తుల నమ్మకం.అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో పూజిస్తే ధన కనక వస్తు వాహన ప్రాప్తి కలుగుతుందనీ కుటుంబమంతా అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అమ్మవారి విగ్రహానికి తేనె పాలు పెరుగు నెయ్యి చెరుకు రసాలతో శుద్ధి చేశారు. భక్తులు మంగళ స్తోత్రం పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందించారు.అదేవిధంగా మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో 50, 10 నోట్లతో తోరణాలు చేసి దుర్గామాత విగ్రహానికి అలంకరించారు. అనంతరం మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని ముక్కులు చెల్లించుకున్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

- ఘనంగా నిర్వహించిన సూపర్డెంట్ వీరన్న



**గూడూరు,అక్టోబర్17(విశాల భారతి):** గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. హాస్పటల్ సూపరింటెంట్ వీరన్న ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ వేడుకలను అద్భుతంగా ఆటపాటలతో కోలాటాలతో బతుకమ్మలను పేర్చి హాస్పిటల్ ప్రాంగణంలో పాటలు పాడుతూ ఆడారు. సూపరింటెంట్ వీరన్న కూడా సిబ్బందితో కోలాటంలో పాల్గొన్నారు. ప్రతి ఏటా ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తూ సిబ్బందితో చూడముచ్చటగా బతుకమ్మలను పేర్చి సంబరాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సూపరింటెంట్ వీరన్న, డాక్టర్లు రాజ్ కుమార్, స్రవంతి, సునీత సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ జమ్ముల కృష్ణారెడ్డి వర్ధంతి వేడుకలు

**విశాలభారతి, గూడూరు:** గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్వర్గీయ జమ్ముల కృష్ణారెడ్డి వర్ధంతిసందర్భంగా గూడూరు మండల కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ గూడూరు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిట్ట వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. ఉపసర్పంచ్ చంటి స్వామి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే సతీష్. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కందిక శంకర్ గొల్లపల్లి సర్పంచ్ మహేష్. వార్డు మెంబర్ పత్యం వెంకన్న.గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకన్న. రాస మల్ల రాములు. అర్రెమ్ వీరస్వామి. ఎలమందల శ్రీనివాస్. తంగళ్ళపల్లి సునీల్. గోనె శోభన్. పాపాని శ్రీనివాస్. రాజేష్. యాదగిరి. కప్పల అనిల్. పానుగంటి రామకృష్ణ. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కురవి పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
- జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి
- వైద్యులు, సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆదేశాలు



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ స్పష్టం చేశారు. శనివారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వస్తున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికను, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల కింద నిర్దేశించిన లక్ష్యాల సాధనలో ఇప్పటివరకు నమోదైన పురోగతిని సమీక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. గర్భిణుల నమోదు, తల్లిశిశు ఆరోగ్య సంరక్షణ, చిన్నారులకు సంపూర్ణ టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ రవి రాథోడ్ ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి




- గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాల నాయక్, డిప్యూటీ తాసిల్దార్ కోమల వినతిపత్రం
- వారం రోజుల్లోనే స్థలం కేటాయించాలి: కార్య నిర్వాహకులు డాక్టర్ వి గోపీనాథ్

**గూడూరు,అక్టోబర్,17 (విశాల భారతి):**

గూడూరు మండల కేంద్రంలో గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ ఈరోజు గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మండల డిప్యూటీ తాసిల్దార్ కోమలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్, హంసావత్ శ్రీనివాస్ నాయక్ ,భూక్య బాలు నాయక్, అంగోత్ ధర్మానాయక్ మాట్లాడుతూ...గూడూరు మండలం ఏజెన్సీ ప్రాంతంలో అతిపెద్ద మండలం అని, ఇక్కడ అత్యధికంగా లంబాడీ గిరిజనులు నివసిస్తున్నారని, అయినప్పటికీ గూడూరు హెడ్ క్వార్టర్ లో మా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ఆలయం లేకపోవడం బాధాకరమని అన్నారు.గూడూరు కేంద్రంలో వివిధ కులాల దేవతల ఆలయాలు, నాయకుల విగ్రహాలు ఉన్నాయని, దానికి మేము సంతోష పడుతూ అదే తరహాలో మా బంజారా జాతి గౌరవ ప్రతీక అయిన సేవాలాల్ మహారాజ్ ఆలయానికి కూడా మెయిన్ రోడ్డులో స్థలం కేటాయించి, లంబాడీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని సర్పంచ్ గారిని, తహసిల్దార్ గారిని కోరినట్లు ఈ కార్య నిర్వాహకులు డాక్టర్ వి గోపీనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలు మాట్లాడుతూ తప్పకుండా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు మేరామ యాడి గుడులను నిర్మించుటకు స్థలం కొరకు నా వంతుగా నేను తప్పకుండా సహాయ సహకారాలు అందించి గుడి నిర్మాణంలో కూడా భాగస్వామ్యం అవుతానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ కోమల మేడం కి వినతి పత్రం అందిస్తూ మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ మా గిరిజన లంబాడీల కొరకు సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం చేయుటకు రెవెన్యూ పరంగా స్థలం కేటాయించాలని దానితోపాటు కమ్యూనిటీ హాల్ కూడా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో హరిచంద్రు తండా సర్పంచి వీరన్న, మాజీ సర్పంచ్ అజ్మీర లాల్ సింగ్, శ్రీ వాల్య నంద స్వామి ,బోడ మంగి లాల్, పుల్సింగ్, నునావత్ వీరన్న, జాటోత్ వివేకానంద, భూక్య శ్రీనివాస్ , శ్రీకాంత్, మీడియా మిత్రులు భూక్యా నరసింహ, బోడ రాజు, ఇస్లావత్ చందా బాలాజీ కిషన్ లు పాల్గొన్నారు.

## మానుకోట జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



- తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ
- ఆడబిడ్డల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీక సద్దుల బతుకమ్మ
- జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి ఆకాంక్షించారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, మహిళల ఐక్యతకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ నేలపై పూల పరిమళాలను వెదజల్లుతూ, ఆడపడుచుల ఆటపాటలతో సందడిని నింపే బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని గార్లపాటి భరద్వాజ్ రెడ్డి తెలిపారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తెలంగాణ ఆడబిడ్డలందరూ సంతోషంగా, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ప్రజలకు, తెలంగాణ ఆడపడుచులందరికీ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక

- చెడుపై మంచి విజయానికి దసరా సంకేతం!
- జిల్లా ప్రజలందరూ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి.
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమైన విజయదశమి పర్వదినాన్ని జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ ఆకాంక్షించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే విశిష్టమైన సంప్రదాయం బతుకమ్మ పండుగ సొంతమని కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకునే ఈ పండుగను జిల్లాలోని మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవాలని కోరారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, అక్టోబర్ 20న జరుపుకోనున్న విజయదశమి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని, జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకాంక్షించారు.

## వాలీబాల్ మొదటి బహుమతి గా శ్రీరామ్ నగర్ జట్టు



**వాజేడు , విశాలభారతి :** మండల పరిధి చెరుకూరు గ్రామ పంచాయతీ లో విజయదశమి సందర్భంగా మహంకాళి యూత్ ఆధ్వర్యం లో వాలీబాల్ టోర్నీ తేదీ 16102026నుండి 17102026వరకు జరిగిన ఈ టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొన్న గా, శ్రీరామ్ నగర్ టీమ్ మొదటి బహుమతి గెలుపొందగా రన్నర్స్ గా చెరుకురూ గ్రామం టీమ్ రెండవ బహుమతి గెలుపొందడం జరిగినది. మూడవ బహుమతి బయ్యారం టీమ్ గెలుపొందేరు. మొదటి బహుమతి గెలుపొందిన శ్రీరామ్నగర్ టీంకు మహంకాళి యూత్ 10,000 రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి ANS ఆదివాసి నవనిర్మాణ సేనా 5000 రూపాయలు మూడవ బహుమతి ANS ఆదివాసి నవనిర్మాణ సేనా బహుమతిగా అందజేశారు. అలాగే గెలుపొందిన వారికి షీల్డ్ లు మరియు మెడల్స్ కొత్తగట్టు శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు పంచాయతీ లోని గ్రామస్థులు,మహంకాళి యూత్, ANS జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## కురవిలో బతుకమ్మ సంబురాలకు సర్వం సిద్ధం!

- ఘాట్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్.
- రూ.15 లక్షలతో ఘాట్, మెట్లు, రెయిలింగ్ ఏర్పాటు చేసిన సర్పంచ్ లక్ష్మి రాజునాయక్, పాలకవర్గానికి అభినందనలు.



**కురవి, విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కురవి మండల కేంద్రం ముస్తాబైంది. పండుగ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ఏర్పాట్లను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ శనివారం పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం, మహిళలకు సౌకర్యవంతంగా బతుకమ్మ ఆడుకునేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధులతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో బతుకమ్మ ఘాట్, మెట్లు, రెయిలింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రెడ్యా నాయక్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, మహిళలకు పండుగ సమయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేసిన సర్పంచ్ బాదావత్ లక్ష్మి రాజునాయక్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ఆయన అభినందించారు. పండుగల వేళ మహిళలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత సదుపాయాలు కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. కురవి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, ఆడపడుచులు, సోదరీమణులకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగల ముందస్తు శుభాకాంక్షలను డీఎస్ రెడ్యా నాయక్ తెలియజేశారు. బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిచ్చిరెడ్డి, రవి, నూతక్కి సాంబశివరావు, నద్దునూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతీ మాత పూజా

**విశాలభారతి:** హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓస్ యూనియన్ సెంట్రల్ సిటీ లైబ్రరీలో గత 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయంలో భాగంగా శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమాన్ని లైబ్రరీ అధ్యక్షులు కేసరి హనుమాన్, లైబ్రేరియన్ రాణి , కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీఎన్‌జీఓస్ యూనియన్ సెంట్రల్ జనరల్ సెక్రటరీ డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ సరస్వతీ మాత పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, టీఎన్‌జీఓస్ యూనియన్ లైబ్రరీ చిక్కడపల్లి కార్యదర్శి వరప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా నిరంతరంగా సరస్వతీ మాత పూజను నిర్వహించడం ఎంతో అభినందనీయం. విద్యకు, విజ్ఞానానికి, జ్ఞాన సముపార్జనకు ప్రతీక అయిన సరస్వతీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను. గ్రంథాలయాలు సమాజంలో విజ్ఞానాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉద్యోగులు ఐకమత్యంతో పనిచేస్తూ, ఇటువంటి ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఎస్. సాయి అవినాష్, ఆర్. రాకేష్, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ రజాక్, శ్రీకాంత్, రమ్య శ్రీ, అనిత, రవికుమార్, నర్సింగరావు, ఎం. ధర్మేందర్, కె. మహేష్, అబ్దుల్ అథర్, విక్రమ్, సులక్షణ, మంజుల, శ్రీహారిక తదితరులు పాల్గొన్నారు.



# తండాల నుంచి జాతీయ క్రీడా బరిలోకి..!






- **మహబూబాబాద్ గురుకుల విద్యార్థినులు**
- **తండాల బిడ్డలు.. జాతీయ క్రీడా క్షేత్రంలో విజయకేతనం!**
- **కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుకు నలుగురి ఎంపిక**
- **జట్టు పగ్గాలు మోహనశ్రీకి.. ఉప సారథి బాధ్యతలు అనూషకు**
- **సింధుజ, స్వాతి సైతం జాతీయ స్థాయి పోటీలకు అర్హత**
- **గిరిజన విద్యార్థినుల ప్రతిభకు అరుదైన గుర్తింపు**

**మహబూబాబాద్ జిల్లా**
**విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

తండాల్లో పుట్టి.. ప్రతిభను ఆయుధంగా మలుచుకుని.. క్రీడా రంగంలో అంచెలంచెలుగా ఎదిగి.. ఇప్పుడు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు మహబూబాబాద్ మహిళా గురుకుల కళాశాల విద్యార్థినులు. మారుమూల గ్రామాలు, గిరిజన తండాల నుంచి వచ్చిన నలుగురు విద్యార్థినులు కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికై అఖిల భారత విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో పాల్గొనే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఈ పోటీలకు ఎంపిక కావడమే కాకుండా, వారిలో ఇద్దరు జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టడం విశేషం. గంధసిరి మోహనశ్రీ జట్టు సారథిగా, జర్పుల అనూష ఉప సారథిగా ఎంపికై తమ నాయకత్వ పటిమను చాటుకున్నారు. మరో ఇద్దరు విద్యార్థినులు ముదావత్ సింధుజ, రాథ్లావత్ స్వాతి సైతం విశ్వవిద్యాలయ జట్టులో చోటు సంపాదించి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు.

**సారథ్య బాధ్యతల్లో మోహనశ్రీ..**

మహబూబాబాద్ జిల్లా పెద్దగూడూరు మండలం గజులగట్టు గ్రామానికి చెందిన గంధసిరి శ్రీనివాస్ కుమార్తె గంధసిరి మోహనశ్రీ ప్రస్తుతం మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తోంది. క్రీడల్లో కనబరిచిన ప్రతిభతో కాకతీయ విశ్వవిద్యాలయ జట్టుకు సారథిగా ఎంపికైంది. జట్టును ముందుండి నడిపిస్తూ క్రీడాకారిణుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపే బాధ్యత ఆమెపై ఉంది. జాతీయ స్థాయి పోటీల్లో జట్టుకు విజయాలు అందించాలనే లక్ష్యంతో ఆమె సిద్ధమవుతోంది.

**జాతీయ క్రీడా బరిలో ఉప సారథిగా అనూష.**

కురవి మండలం మాధవపురం పరిధిలోని జర్పుల తండాకు చెందిన జర్పుల రమేష్ కుమార్తె జర్పుల అనూష బీకాం మూడో సంవత్సరం చదువుతోంది. క్రీడల్లో తన ప్రతిభను చాటుకున్న ఆమెకు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టులో ఉప సారథి బాధ్యతలు దక్కాయి. ఉన్నత విద్యను అభ్యసిస్తూనే క్రీడల్లోనూ రాణిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆమె పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.

**విశ్వవిద్యాలయ జట్టులో సింధుజ.**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అడవివెంకటాపూర్ గ్రామానికి చెందిన ముదావత్ శివరాం కుమార్తె ముదావత్ సింధుజ మహబూబాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. క్రీడా ప్రతిభతో కాకతీయ విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికై అఖిల భారత విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని అందుకుంది. జాతీయ స్థాయి వేదికపై తన ప్రతిభను ప్రదర్శించేందుకు ఆమె సిద్ధమైంది.

**తండా నుంచి జాతీయ స్థాయికి స్వాతి.**

వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి తండాకు చెందిన రాథ్లావత్ శివ కుమార్తె రాథ్లావత్ స్వాతి బీజెడ్‌సీ మొదటి సంవత్సరం చదువుతోంది. క్రీడల్లో ప్రతిభ కనబరిచి కాకతీయ విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైంది. అఖిల భారత విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకుని తన క్రీడా ప్రస్థానంలో మరో ముందడుగు వేసింది.

**గిరిజన బిడ్డల ప్రతిభకు నిదర్శనం.. మరెందరికో స్ఫూర్తి.**

గ్రామీణ, గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం వ్యక్తిగత విజయమే కాకుండా, గిరిజన విద్యార్థినుల్లో దాగి ఉన్న అపార ప్రతిభకు ప్రతిబింబంగా నిలుస్తోంది. సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే తండాల బిడ్డలు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఈ నలుగురు విద్యార్థినులు నిరూపిస్తున్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ తమదైన ముద్ర వేస్తూ ఇతర విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**విజయమే లక్ష్యంగా.. విశ్వవిద్యాలయానికి కీర్తి తీసుకురావాలనే సంకల్పం.**

ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అఖిల భారత విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కాకతీయ విశ్వవిద్యాలయానికి, మహబూబాబాద్ మహిళా డిగ్రీ కళాశాలకు, తమ తల్లిదండ్రులకు, స్వగ్రామాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ విద్యార్థినులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వీరి ఎంపికతో కళాశాల ప్రతిష్ఠ మరింత ఇనుమడించగా, గిరిజన విద్యార్థినుల క్రీడా విజయాలకు ఇది ప్రేరణగా నిలుస్తోంది. తండాల నుంచి బయలుదేరి జాతీయ క్రీడా వేదికపై అడుగుపెడుతున్న ఈ నలుగురు విద్యార్థినుల విజయం.. ప్రతిభకు పట్టుదల తోడైతే విజయానికి హద్దులుండవని చాటిచెబుతోంది.

## మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధికి చేయూత

- **కుట్టుమిషన్ల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్.**



**మరిపెడ విశాల భారతి:** మైనార్టీ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి, కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా పథకం కింద మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలు ఉపాధి పొందుతూ తమ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేత పబ్బు రాజు గౌడ్



**చౌటుప్పల్,విశాలభారతి:** చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్ గౌడ్ ని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ పరామర్శించారు. ట్రాఫిక్ సీఐ తండ్రి నందగిరి పెంటయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, పస్తం గంగారాం, గ్రామ శాఖ అధ్యక్షులు నందగిరి పరమేశ్ గౌడ్, భీమిడి మల్లారెడ్డి, పల్లె వెంకటేష్‌గౌడ్, నందగిరి యాదయ్య, ఆవుల రాజు, అంతటి బాలరాజు, వల్లకాటి అనిల్, ఇప్ప వెంకటేష్, వర్కాల కుమార్, ఎర్రగుని లింగస్వామి, దుబ్బాక ఆకాష్, సుర్వి మహేశ్, సందగల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో ఏళ్లనాటి పెద్ద మోరీ సమస్యకు పరిష్కారం

- **చైర్మన్ పావని రమేష్ గౌడ్‌కు కృతజ్ఞతలు,కౌన్సిలర్ పాక చిరంజీవి**



**చౌటుప్పల్, విశాలభారతి:** చౌటుప్పల్ మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో విద్యానగర్ నుండి శాంతినగర్ రేషన్ షాప్ వరకు కొన్ని సంవత్సరాలుగా ఉన్న పెద్ద మోరీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించనుంది. ఈ సమస్యను 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి యాదవ్ పురపాలక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చైర్మన్ తప్పకుండా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు నెలల లోపే పెద్ద మోరీ పనులను ప్రారంభించిస్తున్నందుకు చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ కి 12వ వార్డు కాలనీ ప్రజలందరి తరపున కౌన్సిలర్ పాక చిరంజీవి యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## చౌటుప్పల్ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



- **బీజేపీ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్**

**చౌటుప్పల్,విశాల భారతి:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే, ప్రకృతి పూలను పూజించే గొప్ప పండుగ సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆడపడుచులందరికీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అంటేనే ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ రోజున ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడపడుచులు తమ సంస్కృతిని కాపాడుతూ, ప్రకృతిని పూజిస్తూ జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను భావితరాలకు అందించాలని కోరారు. చౌటుప్పల్ పట్టణంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నిజామాబాద్ జిల్లా విశాల భారతి:** మాక్లూర్ మండలంలోని గుంజీలి గణమొల్ల ఒడ్డెమ్మ 27వేలు, వల్లాభపూర్ శిలరీ శ్రీనివాస్,14 వేలు,మెట్ పల్లి దుంపల పోశెట్టి 43 వేలు,గొట్టుముక్కల ఆరేపల్లి ఆశమ్మ 30 వేలు,బొంకన్ పల్లి తోట గంగూబాయి 27,500, సీ. సరిత 60వేలు,ఒడ్యట్ పల్లి డీ.కవిత 16వేలు,జంగం వనిత 11 వేలు, మాస్టర్ రవి 38 వేలు,ముల్లంగి (బి) సమీన బేగం 21 వేలు పది మంది లబ్ధిదారులకు గాను మొత్తం 2,87,500 మొత్తం రూపాయల చెక్కులను ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.దయాకర్ రావు ఆధ్వర్యంలో చెక్కులను శనివారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో విండో ఛైర్మెన్ అశోక్, గుంజీలిలో హరీష్,శ్రీనివాస్,గంగాధర్,ఇస్మాయిల్,ప్రణీత్,సలీం, వల్లభాపుర్ సర్పంచ్ గంగాధర్, భామని మోహన్,ఉపసర్పంచ్ నరేష్,అబ్బన్న,సుధాకర్,ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ భోజన్న,మెట్ పల్లి సర్పంచ్ పద్మ విజయరావు,గంగాధర్, శంకర్,గొట్టుముక్కల సర్పంచ్ యటా సువర్ణగంగాధర్,సురేష్, బొంకన్ పల్లి సర్పంచ్ మధుకర్ రావు,సంపత్ రావు,నజీర్,ముల్లంగి మాజీ అధ్యక్షుడు రవి ప్రకాష్,ఖలీల్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పాషా,రాజన్న, ఒడ్యట్ పల్లి ప్రవీణ్,రవి,బండి ఒడ్డేన్న,జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

## పేరురూ ఎస్సైను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన అశోక్ ను వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వేశ్వరరావు, టేకులగూడెం సర్పంచ్ బాలకృష్ణ, కృష్ణాపురం సర్పంచ్ విజయ్, ధర్మారం సర్పంచ్ కాక సుమతి, అయ్యవారిపేట ఉపసర్పంచ్ కాలేశ్వరపు సర్వేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లడి ఆదినారాయణ, దాట్ల వాసు బాబు ఎస్కే కాజావలి, ఎస్కే షబీర్, నల్లగాసి రమేష్ యాదవ్ గొడ్డె సాయిబాబు ఆత్మకూరి ప్రవీణ్,బొల్లె వెంకన్న, నరేష్,తల్లడి శ్రీకాంత్, వేణు, సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కమిటీలో కురవి ఉపాధ్యాయుల సత్తా

- **రాష్ట్రస్థాయి కమిటీలో ఏడుగురికి కీలక బాధ్యతలు**
- **నూతన నాయకత్వానికి మండల శాఖ అభినందనలు**

**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కమిటీలో కురవి మండల ఉపాధ్యాయులకు కీలక పదవులు దక్కాయి. నల్గొండలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మహబూబాబాద్ జిల్లా కురవి మండలానికి చెందిన ఏడుగురు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి బాధ్యతలకు ఎంపికయ్యారు. దీంతో మండల ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా సుంకరి బిక్షం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బట్టపురం మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీలో కురవి మండలానికి చెందిన పెరుమాండ్ల రామ్మూర్తి, ఎం. మధుసూదన్ రెడ్డి, తూడి వెంకటేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జడ్పీహెచ్ఎస్ కురవిలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వి. శ్యామలాదేవి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే తాడూరి మాధవాచారి, తాడూరి గంగాధర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికవగా, జడ్పీహెచ్ఎస్ గుండ్రాతిమడుగులో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న అమృతం స్వర్ణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. వివిధ హోదాల్లో మండల ఉపాధ్యాయులకు రాష్ట్ర కమిటీలో ప్రాతినిధ్యం లభించడం పట్ల కురవి మండల శాఖ సంతోషం వ్యక్తం చేసింది. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర నాయకులందరికీ కురవి మండల శాఖ అధ్యక్షుడు వెంపటి సీతారాములు, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శివప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి దిశగా నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికలకు సహకరించిన జిల్లా శాఖ అధ్యక్షుడు మిర్యాల సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాగర్లమూడి శ్రీధర్‌లకు మండల శాఖ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి కమిటీలో కురవి మండలానికి ప్రాధాన్యత లభించడం ఉపాధ్యాయులకు గర్వకారణమని పేర్కొన్నారు.

## శంషాబాద్ మధుర నగర్‌లో ఉద్రిక్తత




- **టౌన్ ప్లానింగ్ అధికారులను అడ్డుకున్న స్థానికులు.. నిలిచిపోయిన కూల్చివేతలు**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

శంషాబాద్ పట్టణంలోని మధుర నగర్‌లో శనివారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను కూల్చివేసేందుకు వెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో అధికారులు, స్థానికుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మధుర నగర్‌లో ట్రిబుల్ వన్ జీవో పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన మూడు భవనాలను కూల్చివేసేందుకు టౌన్ ప్లానింగ్ టీపీఎస్ సంతోష్ సింగ్ కొన్ని రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్య టౌన్ ప్లానింగ్ సిబ్బంది యంత్రాలతో అక్కడికి చేరుకుని కూల్చివేత పనులు ప్రారంభించేందుకు ప్రయత్నించారు. అయితే పనులు ప్రారంభమైన వెంటనే స్థానిక నాయకులు, బాధితులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని అధికారులతో వాగ్వాదానికి దిగారు. కూల్చివేతలను అడ్డుకోవడంతో పాటు టీపీఎస్ సంతోష్ సింగ్‌తో సహా టౌన్ ప్లానింగ్ అధికారులను తీవ్ర పదజాలంతో దూషించినట్లు అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ, కూల్చివేత పనులు ముందుకు సాగలేదు. స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పనులను నిలిపివేసి అక్కడి నుంచి వెనుదిరిగారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ విధులను నిర్వర్తించేందుకు వెళ్లిన అధికారులను అడ్డుకోవడం, దూషణలకు దిగడం బాధాకరమని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అనుమతులు లేని నిర్మాణాలపై చేపట్టిన చర్యలు స్థానికుల నిరసనతో నిలిచిపోవడంతో మధుర నగర్‌లో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.



## భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి

- **సీతారాంపురం, శారదా నగర్, హైకోర్టు కాలనీ**
- **రాజప్ప నగర్‌లలో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ టుడే:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సీతారాంపురం, శారదా నగర్, హైకోర్టు కాలనీ, రాజప్ప నగర్ ప్రాంతాల్లోని అమ్మవారి మండపాలను సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదర భావం, సాంస్కృతిక సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, నాయకులు అరుణ్, బీజేవైఎం నాయకుడు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై క్రిమిలేయర్ ఎత్తివేయండి

- **ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి**
- **కులగణనలో ఓబీసీ కాలం పెట్టాలి**
- **రాజ్యసభ సభ్యుడు అర్. కృష్ణయ్య డిమాండ్**

**ముషీరాబాద్,విశాల భారతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ, అర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల కోర్ కమిటి సమావేశం శనివారం విద్యానగర్ లోని బీసీ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాలలో బిసి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన పట్ల వివక్ష, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. ఎస్సి, ఎస్టీ,వికలాంగులు మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ ఒక బిసిలకు మాత్రమే ఎందుకన్న సందేహాన్ని ఆయన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదనీ,పేదరిక నిర్మూలన కాకుండా పాలనలో బిసిలకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. రిజర్వేషన్లతో చదువు, ఉద్యోగం తద్వారా అధికారంలో ఈ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి సామజిక హోదా పెంచడం మరొక భాగమని గుర్తు చేశారు. అధికారంలో వాటా కల్పించినప్పుడే పేద కులాలకు సమాజంలో గౌరవం పెరుగుతుందనీ, కుల వివక్ష పోతుందే తప్ప అర్థం పర్థం లేని క్రిమిలేయర్ ఎందుకు ప్రయోజనం లేదన్నారు. ఇది కేవలం బిసి ల పట్ల వివక్షత చూపడమే అని స్పష్టం చేసిన ఆయన ప్రభుత్వాలు ఇంత చిన్న విషయంలోనూ అన్యాయం చేయడం దారుణమన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏవీ లేనందువల్ల వెంటనే పదోన్నతుల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా కుల గణనలో ఓబీసీ కాలం చేర్చి ప్రతీ కులానికి ప్రత్యేక కోడ్ ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యోగ సంఘాల కార్యదర్శి వి. కృష్ణయ్య, గ్రేటర్ హైదరాబాద్ ఉద్యోగ సంఘాల ప్రధాన కార్యదర్శి వీర స్వామిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనంతయ్య, రాజేందర్, మోడీ రాందేవ్, సంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, బలరాం, బాలయ్య, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి పూజలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్



**తిరుమలగిరి, విశాలాభారతి :** తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్సం కేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే 27వ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు శ్రీ లక్ష్మీ దేవి రూపంలో దర్శనం ఇచ్చిన దుర్గామాత అమ్మవారిని మున్సిపల్ కమిషనర్ వెంకన్న దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి నరోత్తంరెడ్డి ,కందుకూరి గీతా బాబు ,ప్రభాకర్ రెడ్డి,ఎల్లయ్య మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనుల పరిశీలన



**తిరుమలగిరి, విశాల భారతి :** తిరుమలగిరి మండలం మొండి చింత తండ గ్రామపంచాయతీ నూతన భవన పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించి, నాణ్యతను పాటించేలా మరియు కాంట్రాక్టర్ ని త్వరగా భవన నిర్మాణం పూర్తి చేయాలని సర్పంచ్ లావుడ్య శ్రీలత బాలాజీ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాటోత్ శిరీష శీను నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య కిషన్ నాయక్, వార్డు సభ్యులు ధరావత్ కండియా, లావుడ్య రఘు, లావుడ్య వినోద యాకూబ్ నాయక్, భూక్య సజ్జన్,డైరెక్టర్ రామ్ జీ నాయక్, గ్రామ పెద్దలు లావుడ్య వెంకన్న, ధరావత్ నాను,దేవా,ఫుల్ సింగ్, శంకర్, రామోజీ ,హచ్య, వస్రం,రామోజీ,చందా, సాయి మరియు మహిళలు పాల్గొన్నారు.

## మజీద్‌పూర్‌లో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- **శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం**
- **యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని గ్రామ సర్పంచ్ మేడిపల్లి ప్రియ చంద్రశేఖర్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువసేన యూత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సర్పంచ్ ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దండెం రాంరెడ్డి, అన్నదాతలు పదిరే సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి, వార్డు సభ్యులు నంజుటి లావణ్య శ్రీను గౌడ్, దుసరి నవనీత గణేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకుడు ఎడ్ల మహేందర్, మాజీ ఉపసర్పంచ్ గడ్డం బాలకిషన్ గౌడ్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే యువసేన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రాజు, సురేష్, వెంకటేష్, నరేష్, మధు, కొండల్, శ్రీధర్, రాము, చారి, సాయి కృష్ణ, వెంకట చారి, వినోద్, దిలీప్, యశ్వంత్, సాయి చరణ్, శ్రీశైలం, మహేష్, ఉదయ్, జగదీష్ చారి, వేణుగోపాల్ చారి, కృష్ణ చారి, ప్రవీణ్, రవి, శంకర్ చారి, కందుకూరి మల్లారెడ్డి, మొగుళ్ల రాంరెడ్డి తదితర నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**ముషీరాబాద్,విశాల భారతి:** సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాంనగర్ గుండు బతకమ్మ చౌక్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాటును అడిక్మెట్ డివిజన్ అఖిలపక్ష నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు వచ్చి బతుకమ్మ ఆడేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాత్రి సమయంలో ఆడడానికి ఎటువంటి ఇబ్బందులు ఎత్తకుండా పెద్ద ఎత్తున లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్‌బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భవాని యూత్ సభ్యులను అభినందించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో మహిళ అదృశ్యం

- **మూడు రోజులుగా ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 53 ఏళ్ల మహిళ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మెయిన్‌పురి జిల్లాకు చెందిన రాయ్ కుమారి (53) ఈ నెల 14న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆమె కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. దీపక్ కుమార్ (29) సుమారు రెండు నెలల క్రితం తన తల్లి రాయ్ కుమారిని స్వగ్రామం నుంచి హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉన్న తన నివాసానికి తీసుకొచ్చాడు. ఈ నెల 14న ఉదయం దీపక్ పనికి వెళ్లి, మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో భోజనం కోసం ఇంటికి వచ్చి తిరిగి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి చేరుకునేసరికి తల్లి కనిపించలేదు. ఆమె మొబైల్ ఫోన్‌కు కాల్ చేయగా, తాను బయటకు వెళ్తున్నానని చెప్పి ఫోన్ కట్ చేసింది. ఆ తర్వాత పలుమార్లు ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ రావడంతో ఆందోళనకు గురైన కుమారుడు స్వగ్రామంలోని బంధువులను సంప్రదించాడు.

# సమస్య ఒకటి.. చేసిన వైద్యం మరొకటి

- **ప్రాణాలు తీస్తున్న డాక్టర్లు**
- **దివ్య మృతిపై సమగ్ర విచారణ జరపాలి**
- **శ్రీకర ఆసుపత్రి వైద్యంపై కుటుంబ సభ్యుల డిమాండ్**

**కుషాయిగూడ, విశాలభారతి:**




యాప్రాల్‌కు చెందిన గండు శ్రీనివాస్ యాదవ్ కుమార్తె గండు దివ్య (21) మృతిపై నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న దివ్య డెంగ్యూ జ్వరంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్‌లోని శ్రీకర ఆసుపత్రిలో ఆమెకు అందించిన వైద్య చికిత్స, డిశ్చార్జి చేసిన విధానం, తిరిగి ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం తీసుకున్న చర్యలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అధిక జ్వరంతో బాధపడుతున్న దివ్యను తొలుత శ్రీకర ఆసుపత్రిలో చేర్పించగా, డెంగ్యూ జ్వరంగా నిర్ధారించి చికిత్స అందించారు. అక్టోబర్ 13న ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. అయితే అక్టోబర్ 14న సాయంత్రం సుమారు 6 గంటలకు ఆమె ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో తిరిగి అదే ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ మరింత చికిత్స అందించడం సాధ్యం కాదని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దీంతో మెరుగైన వైద్యం కోసం అక్టోబర్ 15న సాయంత్రం 5 గంటల సమయంలో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద ఆసుపత్రిలో చేర్పించిన సమయంలో దివ్య రక్తంలో చక్కెర స్థాయి 10గా ఉందని, రక్తపోటును నమోదు చేయలేని పరిస్థితి ఉందని, రక్తంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తమకు సమాచారం అందించారని కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ అక్టోబర్ 16న తెల్లవారుజామున 5.30 గంటలకు దివ్య గుండె ఆగిపోవడంతో మృతి చెందిందని పేర్కొన్నారు. దివ్య ఆరోగ్య పరిస్థితి క్షీణించడానికి కారణాలేమిటి, వ్యాధి తీవ్రతను సకాలంలో గుర్తించారా, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించారా, డిశ్చార్జి చేసే సమయంలో ఆమె ఆరోగ్య పరిస్థితిని పూర్తిస్థాయిలో అంచనా వేశారా, మరో ఆసుపత్రికి తరలించే నిర్ణయం సరైన సమయంలో తీసుకున్నారా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీకర ఆసుపత్రిలో అందించిన వైద్య చికిత్సకు సంబంధించిన రికార్డులు, పరీక్షల నివేదికలు, డిశ్చార్జి వివరాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. వైద్య నిర్లక్ష్యం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుమార్తెను కోల్పోయిన బాధ వర్ణనాతీతమని, దివ్యను తిరిగి తీసుకురాలేకపోయినా ఆమె మృతికి దారితీసిన పరిస్థితులపై నిజాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దివ్యకు న్యాయం చేయాలనే డిమాండ్‌కు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయం కోరుకునే పౌరులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



- **మూసాపేట్ పరిసర ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు**

**కూకట్ పల్లి విశాలభారతి:**

ఖైతలపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవ తీసుకొని తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. మూసాపేట్ పరిసర ప్రాంతంలో ఓ ప్రైవేట్ సంస్థ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు చేపట్టిన సమయంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రోడ్డు నిర్మాణానికి కొంత స్థలాన్ని కేటాయించింది. అయితే తమ నిర్మాణాలు పూర్తయిన తర్వాత రోడ్డు నిర్మిస్తామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణాలు పూర్తికాకపోవడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపట్టకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరోవైపు మూసాపేట్ ప్రధాన రహదారిపై రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతుండటంతో వాహనదారులు స్థానిక నివాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులను సంప్రదించగా ప్రస్తుతం నిధులు అందుబాటులో లేనందున రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోతున్నామని అధికారులు తెలిపినట్లు స్థానికులు వెల్లడించారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు తమ సమస్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఆంజనేయ నగర్, ప్రగతి నగర్, శ్రీహరి కాలనీ, పవర్ నగర్, శక్తి నగర్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని వివరించారు.దీనిపై స్పందించిన రాజేశ్వరరావు సంబంధిత ప్రాంతానికి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి వెళ్లి రోడ్డు పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో ప్రస్తుతం ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని ఈ సందర్భంగా రాజేశ్వరరావు గారి చొరవ మరోసారి చాటిచెప్పింది. తాత్కాలిక రోడ్డు నిర్మాణం జరిగి, ఆయా కాలనీల ప్రజలకు శాశ్వతంగా ట్రాఫిక్ సమస్య నుంచి స్థానిక ప్రజలకు ఉపశమనం లభించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఐలయ్య, కొడిచర్ల వినోద్, పండుగ రేణుక,ఈ. సాయి, శ్రీనివాస్ చారి, చక్రి, స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో మృత్యుయాత్ర..!




- **షాద్‌నగర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం**
- **రెండు బైకులను ఢీకొట్టిన కారు.. ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు**
- **సర్దార్‌నగర్ నుంచి షాద్‌నగర్ వరకు బీభత్సం.. చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టిన వాహనం**

**విశాల భారతి, షాద్‌నగర్:**

మద్యం మత్తు.. అతివేగం.. నిర్లక్ష్యపు డ్రైవింగ్.. వెరసి ఒకరి ప్రాణాన్ని బలిగొనగా, మరో ముగ్గురిని తీవ్ర గాయాలపాలు చేసిన ఘటన షాద్‌నగర్ పట్టణ శివారులో కలకలం రేపింది. శనివారం ఉదయం పరిగి రోడ్డులోని గ్రానైట్ కంపెనీ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన కారు రెండు బైకులను ఢీకొట్టి, పల్టీలు కొడుతూ రోడ్డుపక్కన ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందగా, బైకులపై ఉన్న ముగ్గురు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. సదరు కారు మొదట సర్దార్‌నగర్ సమీపంలో కక్కునూరు గ్రామానికి చెందిన ఇద్దరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. అనంతరం షాద్‌నగర్ వైపు వేగంగా దూసుకొచ్చి మరో బైక్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో అదుపుతప్పిన కారు పల్టీలు కొడుతూ చెట్ల పొదల్లోకి వెళ్లి ఆగిపోయింది. కారులో మద్యం బాటిల్ కనిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు వారు ఆరోపిస్తున్నారు.

**అంబులెన్స్ కోసం ఎదురుచూపులు..!**

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు ప్రయత్నించారు. ఇదే సమయంలో సర్దార్‌నగర్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని తీసుకెళ్లేందుకు 108 అంబులెన్స్ అక్కడికి వెళ్లినట్లు సమాచారం. షాద్‌నగర్ శివారులో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాలతో ఉన్న కారు ప్రయాణికుడిని ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు సమాచారం..

**నిర్లక్ష్యానికి మూల్యం..!**

వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించడం ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఒకరి నిర్లక్ష్యం అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడమే కాకుండా, చివరకు అతడి ప్రాణానికీ ముప్పు తెచ్చింది. మృతుడి వివరాలు, క్షతగాత్రుల పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి, ప్రమాదానికి అసలు కారణాలను నిర్ధారించాల్సి ఉంది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదుపై బీజేపీ ప్రత్యేక దృష్టి

- **బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లో ఓటరు నమోదు కార్యక్రమం**
- **అర్హులైన పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: బీజేపీ నాయకులు**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడమే లక్ష్యంగా బీజేపీ బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేలా నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కర్ణాటక రాష్ట్ర సహ ప్రభారి కాసం వెంకటేశ్వర్లు, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ముఖ్యంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు నిర్ణీత గడువులోగా ఓటర్ల జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు నమోదు, ఎన్నికల్లో భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, రాష్ట్ర చేనేత మోర్చా కోకన్వీనర్ రఘురాం నేత, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీధర్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు సురేష్ కుమార్, వివిధ కాలనీల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు రవిశంకర్, విజయ్ కుమార్, కాంతారావు, ప్రభాకర్ యాదవ్, శంకరన్న, గోపి, మనోజ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## భక్తిభావంతో అమ్మవారికి పూజలు

- **అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శ్రీనివాస కాలనీ, శుభోదయ కాలనీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించే ఇలాంటి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పసుమాములలో భక్తిభావం.. వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- **అన్నదాతగా బక్కి యాదయ్య గౌడ్, కుటుంబ సభ్యులు**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రత్యేక హోమం నిర్వహించగా, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**ఆధ్యాత్మిక శోభతో ప్రత్యేక పూజలు**

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజలతో గాంధీ విగ్రహం పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించిన భక్తులు ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

**అన్నదానానికి ముందుకొచ్చిన బక్కి యాదయ్య గౌడ్**

ఈ అన్నదాన కార్యక్రమానికి పసుమాముల గ్రామానికి చెందిన బక్కి యాదయ్య గౌడ్, వారి కుటుంబ సభ్యులు అన్నదాతలుగా వ్యవహరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వడ్డెపల్లి లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు గ్రామంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయి.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



**విశాలభారతి, హనుమకొండ :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను జిల్లా లోని మహిళలందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఈ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలు, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- కురవి, సీరోల్ శ్రేణులు సమష్టిగా కదలాలి
- పట్టభద్రుల ఓటర్లను నేరుగా కలవండి
- అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పిలుపు



**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సరోత్తం రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ సమష్టిగా ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు. కురవి, సీరోల్ మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని దిశానిర్దేశం చేశారు. కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కందికొండ స్టేజ్ సమీపంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, పట్టభద్రుల ఓటర్లను చేరుకునే విధానాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. కురవి, సీరోల్ మండలాల్లోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని, పట్టభద్రుల ఓటర్లను నేరుగా కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని సూచించారు. ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి, ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి పనిచేయాలని, వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితోనే ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ యంత్రాంగాన్ని సమన్వయపరుచుకుంటూ కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో కురవి, సీరోల్ మండలాలకు చెందిన సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంగరకలాన్‌లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- వివిధ మండపాల్లో ప్రత్యేక పూజలు



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను శుక్రవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సందర్శించారు. గ్రామంలోని శివాలయం వీధి, కొంగరకలాన్ చౌరస్తా, బ్యాంకు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్దకు చేరుకున్న ఆయన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి పండుగలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



**రాజేంద్రనగర్,విశాల భారతి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయ ఆవరణలో పండుగ సంబరాలను ఉత్సాహంగా జరిపారు. ఈ వేడుకల్లో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది, స్వీపర్లు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ఉద్యోగుల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులు, సిబ్బంది పండుగ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి ఉద్యోగులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## దసరా వేళ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ విజయశ్రీశైలం గౌడ్ కానుక




**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ టుడే:** దసరా పండుగను పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ మందుగుల విజయశ్రీశైలం గౌడ్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పండుగ వేళ సిబ్బందికి వస్త్రాలను అందజేసి, వారి సేవలను గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుగుల విజయశ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో, పారిశుధ్య నిర్వహణలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి సుష్మా అశోక్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తుల్జా ప్రసాద్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఏడో రోజు విద్యాలక్ష్మీ దేవిగా అమ్మవారి దివ్య దర్శనం
- భక్తిశ్రద్ధలతో హయగ్రీవేష్టి నిర్వహణ



**రాజేంద్రనగర్, విశాల భారతి :**

ముచ్చింతల్‌లో ఉన్న స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన శనివారం అమ్మవారు విద్యాలక్ష్మీ దేవిగా భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. విద్య, జ్ఞానం, వివేకం, బుద్ధిని ప్రసాదించే విద్యాలక్ష్మీ స్వరూపంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. విద్యాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు అభయప్రదానం చేస్తూ దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకల విద్యలు, జ్ఞానసంపద, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ పవిత్ర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హయగ్రీవేష్టి కార్యక్రమాన్ని అత్యంత నిష్ఠతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు, రుత్వికులు వేదమంత్రాలను పఠిస్తూ నిర్వహించిన ఈ విశేష యాగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంత్రోచ్చారణలు, వేదఘోషలతో ముచ్చింతల్ క్షేత్రం మార్మోగింది. యాగ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు, యాగాలు నిర్వహించడం విశేషం. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. నవరాత్రి వేడుకలతో స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణం భక్తజన సందోహంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

**అక్టోబర్ 18న ధైర్యలక్ష్మీ అలంకరణ**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం, అక్టోబర్ 18న అమ్మవారు ధైర్యలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా నారసింహ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.

## ఓయూ సోషియాలజీ ఫ్యాకల్టీకి పేటెంట్





**ముషీరాబాద్,విశాల భారతి:** ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ కు ఒక పేటెంట్ దక్కింది. ఓయూ సోషియాలజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేణి నేతృత్వంలో డాక్టర్ కత్తెరసాల శ్రీనివాస్, కుమ్మరి నిత్యానందం, రవి నాయక్ భూక్య, నాగార్జున ఎద్దుల సభ్యులతో కూడిన బృందానికి పేటెంట్ దక్కింది. సామాజిక శాస్త్రాలలో పేటెంట్స్ రావడం గమనార్హం.రియల్ టైమ్‌లో ధరించగల ఓటర్ల అభిప్రాయాలను సేకరించే పరికరానికి గాను ఈ పేటెంట్ దక్కింది. ఈ మేరకు భారత ప్రభుత్వం పేటెంట్ కార్యాలయం నుంచి రామ్ షెఫర్డ్ బృందానికి సంబంధిత పేటెంట్ సర్టిఫికెట్ను పంపించడం జరిగింది. రాజకీయ ప్రసంగాల సమయంలో ఓటర్ల అభిప్రాయాలను తక్షణమే తెలుసుకునేందుకు రూపొందించిన వినూత్న సాంకేతిక పరికరానికి భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం అధికారిక డిజైన్ పేటెంట్‌ను మంజూరు చేసింది.డిజైన్ నంబర్ 452675001తో, క్లాస్ 1402 కింద ఈ పరికరం నమోదైంది. "రాజకీయ ప్రసంగాల సమయంలో తక్షణ ఓటరు అభిప్రాయాల సేకరణ కోసం ధరించగల పరికరం" (Wearable Device for Real Time Voter Feedback During Political Speeches) అనే పేరుతో ఈ ఆవిష్కరణకు పేటెంట్ లభించింది. డిజైన్స్ చట్టం, 2000, డిజైన్స్ నిబంధనలు, 2001 ప్రకారం ఈ పేటెంట్ మంజూరైంది. రాజకీయ ప్రసంగాలు కొనసాగుతున్న సమయంలోనే ప్రజల అభిప్రాయాలను, శ్రోతల స్పందనను తక్షణమే గుర్తించి, వాటిని విశ్లేషించేందుకు ఈ వినూత్న పరికరాన్ని రూపొందించారు. పౌర సాంకేతిక పరిజ్ఞానం (Civic Tech) రంగంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోంది. ఈ పేటెంట్ పొందిన పరికరం ప్రజాస్వామ్య చర్చల స్వరూపాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రజాభిప్రాయాన్ని, పౌరుల భాగస్వామ్యాన్ని తక్షణమే అంచనా వేయడానికి క్రమబద్ధమైన, సమాచార ఆధారిత విధానాన్ని అందించడం దీని ప్రత్యేకత. రాజకీయ ప్రసంగాలు చేసే నాయకులకు, ప్రజలకు మధ్య సమాచార అంతరాన్ని తగ్గిస్తూ, ప్రజల స్పందనను తెలుసుకోవడానికి ఆధునిక సాంకేతిక పరిష్కారాన్ని ఈ పరికరం అందిస్తుంది.ప్రజా విధానాల రూపకల్పనను మెరుగుపరచడం, పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ప్రభావవంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో పరిశోధకులు చూపుతున్న నిబద్ధతకు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు నిదర్శనంగా నిలుస్తోంది.

## దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఫ్లోర్ లీడర్

**రాజేంద్రనగర్, విశాల భారతి :** మణికొండ పరిధిలోని వివిధ ఆలయాల్లో కొలువుదీరిన శ్రీ దుర్గామాత అమ్మవార్లను మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకుని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, వైఎస్ఆర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకుడు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## షాద్‌నగర్ ప్రీమియర్ లీగ్ విజేతలకు ఘనంగా బహుమతుల ప్రదానం

- ఇండోర్ స్టేడియంలో క్రికెట్ వేలం టోర్నమెంట్ సందడి
- విజేతలను అభినందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



**విశాల భారతి, షాద్ నగర్:** పట్టణంలో క్రీడా స్ఫూర్తిని చాటుతూ నిర్వహించిన షాద్‌నగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆక్షన్ టోర్నమెంట్ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. షాద్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో క్రికెట్ అభిమానులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రికెట్ వంటి క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని అలవర్చుతాయని తెలిపారు. షాద్‌నగర్ ప్రీమియర్ లీగ్ వంటి టోర్నమెంట్ల నిర్వహణతో స్థానిక క్రికెట్ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించి స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంతో షాద్‌నగర్ ఇండోర్ స్టేడియంలో క్రీడా సందడి నెలకొంది. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ సి పెంటయ్య మురళీమోహన్ అప్పి కొప్పునూరి ప్రవీణ్, సాదిక్ ,జయప్రకాష్, బీరప్ప, నీరటి వాసు, షఫిద్దీన్, రవితేజ, కబీర్, మంగ మధు తదితరులు పాల్గొన్నారు..

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

- మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్



**విశాల భారతి, షాద్ నగర్:** ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ సూచించారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో శనివారం జగదీశ్వర్ గ్రామస్తులకు నీటి వాడకంపై అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాకాలంలో తక్కువ వర్షం నమోదయిందని అయిందని అన్నారు. రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. నీటి ఎద్దడి తలెత్తకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సర్పంచ్ పట్లూరి హైమావతి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మంచినీరు వృధా కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రంగు శంకర్, మూడవ వార్డు సభ్యులు కాడెమోని జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వాహేద్, గోవిందు గోపాల్, అల్లే గణేష్, చల్లకొండ బాలరాజ్, కుతుబుద్దీన్,ఖలీల్, వెంకటగిరి, మల్లేష్, శ్రీకాంత్, బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు..

## రైతుల పంటలను కాపాడాలి

- వ్యవసాయ శాఖ అధికారుల చేత పంటల నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి
- నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్



**విశాల భారతి, షాద్ నగర్:** రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు సాగు చేసిన పంటల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ఏ గ్రామంలో ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు, ఎక్కడ నీటి కొరత ఉంది, ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందనే వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకొని, పంటలు ఎండిపోకుండా ప్రతి ఎకరానికి అవసరమైన నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి సరిపడా నిరంతర విద్యుత్ సరఫరా కల్పించి, రైతులు సాగు చేసిన పంటలను కాపాడేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లేదా నీటి కొరత, విద్యుత్ సమస్యల వల్ల పంట నష్టం జరిగితే, నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి, అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం తగిన పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, చివరి దశలో పంటలు ఎండిపోతే వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని పంటలను కాపాడటంతో పాటు, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, కడియాల కుంట సర్పంచ్ రాజు నాయక్, సీనియర్ నాయకులు బోయ శంకర్, కుడుముల బాలరాజ్, కృష్ణ యాదవ్, ప్రశాంత్ గౌడ్, గణేష్‌నాయక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఓవర్టేక్ చేయబోయి స్కూటిని ఢీకొట్టిన ఆర్టీసీ బస్

- జొమాటో డెలివరీ ఉద్యోగి మృతి.. మరొకరికి గాయాలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న జవహర్ నగర్ పోలీసులు

**జవహర్‌నగర్, విశాలభారతి:** స్కూటీని ఓవర్టేక్ చేయబోయి ఆర్టీసీ బస్ ఢీకొనడంతో వ్యక్తి అక్కడిక్కడే చనిపోయిన ఘటన జవహర్ నగర్ పోలిస్టేషన్ పరిధిలొ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. అంబేద్కర్ నగర్ ఏరియాలో నివసించే స్వామి (35) అనే వ్యక్తి జొమాటో డెలివరీ బాయ్ గ పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం సమయంలొ అంబేద్కర్‌నగర్ నుండి దమ్మాయిగూడ వైపు మరో వ్యక్తితో కలిసి తన స్కూటీపై వెళ్తుండగా తమను ఓవర్టేక్ చేస్తున్న ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్వామి అక్కడికక్కడే మృతి చెందగా, ద్విచక్ర వాహనంపై ఉన్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడు స్వామికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న జవహర్‌నగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, ఆర్టీసీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.







## ధర్మన్‌లో రజనీకాంత్

# జోడీగా?

ఇప్పటివరకు వీరిద్దరు కలసి చంద్రముఖి, కుసేలన్, దర్బార్, అన్నాత్తే వంటి చిత్రాల్లో నటించారు. తాజా సమాచారం ప్రకారం రజనీకాంత్ తాజా చిత్రం 'ధర్మన్'లో నయనతార ఓ కీలక పాత్రను పోషించబోతున్నట్లు తెలిసింది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో అగ్ర హీరో కమల్‌హాసన్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది.స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో నయనతారను ఓ కీలక పాత్రకోసం ఎంపిక చేశారని, కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత రజనీకాంత్ చిత్రంలో నయనతార నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో సిమ్రాన్, రాశీఖన్నా, శ్రీలీల, రామ్ పోతినేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న విషయం తెలిసిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.